# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/10/2023**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 04.02.2023 (శనివారం) నుండి 08.02.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 29-33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 07-21 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 30-36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12-21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో కాండంతొలుచు పురుగు సోకుటకు అనుకూలం. శాఖీయ దశలో ఉన్న పంటలో గమనించినట్లయితే నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 SP మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా 8 కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4G లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3G లేదా 4 కిలోల క్లోరాంట్రానిలిప్రోల్ 0.4G గుళికలను ఎకరా పొలానికి వేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలిన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఉల్లికోడు పురుగు సోకుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ కార్బోసల్ఫాన్ లేదా ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి లేదా 6 కిలోల ఫిప్రోనిల్ 0.3G లేదా 4 కిలోల ఫిప్రోనిల్ 0.6G గుళికలను ఎకరానికి వేసుకోవాలి.

## మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మొక్కజొన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలి.

## రబీ కంది

- రబీ కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, 0.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోఎట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి..
- కందిలో గొడ్డుమోతు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడిని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండిజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.

## రబీ ఆముదము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆముదములో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 0.1 గ్రా. క్లోథయానిడిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
    - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉద్రుతిని పర్యవేక్షించుకోవాలి.
    - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
    - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లేదా 2 మి.లీ డైమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231